keratam.in
కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం, 11 ఏప్రిల్ 2024 



# అల్లా దయతో సల్లంగుండాలి

- రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా పంపిణీ
- సుమారు 150మందికి అందజేసిన కొల్లు పద్మ కుటుంబం
- కొల్లు పద్మను ఆశీర్వదించిన ముస్లిం సోదరులు

2

# వంశపారంపర్య కంటి వ్యాధులపై కేంద్రీకరణ

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ అవగాహనా ప్రచారం

2

## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

**ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**కొత్తగూడెం, ఏప్రిల్10(కెరటం ప్రతినిధి)**

ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు ఈ పవిత్ర పండుగను కుటుంబ సభ్యులతో కలిసి అనందంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు చేసిన కఠిన ఉపవాస దీక్షలను ఈద్-ఉల్-ఫితర్ పండుగతో ముగిస్తారని అన్నారు. ఈ రంజాన్ పండుగ సందర్భంగా ప్రజలందరూ సోదర భావాన్ని కలిగి యుండి సుఖసంతోషా లతో, ఆయురా రోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరారు.

## ముస్లింల పవిత్ర పండుగ రంజాన్



**జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**

**కొత్తగూడెం, ఏప్రిల్10(కెరటం ప్రతినిధి)**

జిల్లా కలెక్టర్ ప్రియాంక అల జిల్లా ప్రజలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆమె ఒక ప్రకటనలో జారీ చేశారు. నెలవంక రాకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక దర్శనంతో ముగుస్తుందని చెప్పారు. దాతృత్వం, ధార్మిక చింతన కలయిక పవిత్ర రంజాన్ మాసమని ఆమె చెప్పారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసమును ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దాన ధర్మాలు చేపడతానన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆమె ఆకాంక్షించారు.

## విద్యార్థి సంఘాలకు అండగా నిలుస్తాం..

**ఎన్ఎస్‌యుఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్**

**కొత్తగూడెం, ఏప్రిల్10(కెరటం ప్రతినిధి)**

54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నందు జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులకు చేస్తున్న సేవలకు గుర్తించి ఎమ్మెల్సీ మరియు రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ చేతుల మీదుగా మెమెంటో అందుకున్న భద్రాది కొత్తగూడెం జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి సంఘాలన్నింటికీ అన్ని విధాలుగా అండదండగా ఉంటామని తెలియజేశారు అంతేకాకుండా ఏ దేశ భవిష్యత్తు అయినా సరే విద్యార్థుల మీదే ఆధారపడి ఉంటుందని నాణ్యమైన విద్య



అందిన దేశం పురోగతి సాధిస్తుందని తెలిపారు.




# అల్లా దయతో సల్లంగుండాలి

- రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా పంపిణీ
- సుమారు 150మందికి అందజేసిన కొల్లు పద్మ కుటుంబం
- కొల్లు పద్మను ఆశీర్వదించిన ముస్లిం సోదరులు



కొత్తగూడెం, ఏప్రిల్10(కెరటం ప్రతినిధి)

ఎవరికి అయినా సరే తనకు తోచిన దాంట్లో ఎంతో కొంత సహాయం చేయడానికి నేనున్నానంటూ ముందుకొచ్చి రంజాన్ టైంలో ముస్లింలకు క్రిస్మస్ టైంలో క్రిష్టియన్‌లకు బతుకమ్మ టైంలో హిందువులకు ఇలా పేదవారికి ఏదో ఒకటి సహాయం చేస్తున్న కొల్లు పద్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు ఎంపీటీసీల సంఘం శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి ఈరోజు కొంతమంది ముస్లిం సోదరీమణులకు లలితా బ్రాండ్ రైస్ ఒకొక్కరికీ అయిదు కిలోల రైస్, కిలో సేమ్యా పాకెట్, కిలో చక్కెర, ఖర్జూర పాకెట్, పాలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉన్నవారు అందరూ ఎంతో గొప్పగా పండుగ జరుపుకుంటారు కానీ పేదవారు పండుగ జరుపుకోలేక బాధపడుతుంటారు వారికి మాకు ఉన్న దాంట్లో కొంత సహాయం చేద్దామని చేసిన ఒక చిన్న సాయం అని తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులు ఎంతో పవిత్రంగా రంజాన్ నెల మొత్తం ఉపవాసాలు ఉండటం తెల్లవారుజామున నాలుగు గంటలకే నిద్ర లేచి సూర్యోదయానికి సుమారు గంటన్నర ముందే భోజనం చేస్తారని, పగలంతా ఉపవాసం ఉంటారని, కనీసం మంచినీళ్లు కూడా త్రాగకుండా సాయంత్రం వరకు ఉండాలంటే ఎంతో దీక్షతో చేసే విధానం ఈ ఉపవాసం కాబట్టి వారు చేసే దాంట్లో ఎంతో కొంత మనకు కూడా పుణ్యం వస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం చేయడానికి నాకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులకు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనగర్ పంచాయితీ అశోక్ నగర్ పంచాయతీ నుండి రంజాన్ తోఫా తీసుకున్నవారు మాట్లాడుతూ తమ లాంటి పేదవారికి ఒక తోబుట్టువులాగా ఏదో ఒక రూపంలో సహాయం చేస్తూనే ఉంటారని, మొన్న ఈ మధ్యనే వినాయక చవితి అప్పుడు 150 మందికి కె వీ ఆర్ బ్రాండ్ రైస్ ఒకొక్కరికీ 25 కిలోల లెక్కన ఇచ్చారని, కరోనా లాక్‌డౌన్ టైంలో నిత్యావసరాల సరుకులు పంచారని, పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి రోజూ బోజనం పెట్టడం ఇలా పేదవారికి ఎప్పుడు ఏదో ఒక రూపంలో సహాయం చేస్తున్న కొల్లు పద్మకి వారి కుటుంబానికి వారికి సహకరిస్తున్న వారికి ఆ అల్లా చల్లగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లు కొండలరావు సంపత్ కుమార్ పావని, షబానా, నూర్జహాన్, తాహెరా బేగం, గోరుబీ, ముంతాజ్, ఫర్జానా, యాఖూబి, సయ్యద్ అహ్మద్, ఈసూఫ్, యాకూబ్, రజియా,సాజిదా,అరిస్యా, తదితరులు పాల్గొన్నారు





## దాతృత్వం-ధార్మిక చింతన కలిస్తే 'రంజాన్ పండుగ'

- ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం, ఏప్రిల్10(కెరటం ప్రతినిధి)



క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన అన్ని కలిస్తే పవిత్ర రంజాన్ పండుగ అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ "ఈద్ ఉల్ ఫిత్ర" ని పురస్కరించుకుని ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుంటారని గుర్తు చేశారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలకు ఈ మాసం అత్యంత పవిత్ర మాసమని అన్నారు.



## వీ.కే-7 ఇంక్లైన్ మైన్ సమస్యలపై చర్చించిన రజాక్

కొత్తగూడెం, ఏప్రిల్10(కెరటం ప్రతినిధి)


ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో వీ.కే–7 ఇంక్లైన్ మైన్, ఫిట్ కార్యదర్శి ఖమ్మంపాటి కోటేశ్వరావు, నాయకులు యాక్టింగ్ మేనేజర్, అభిలాష్‌తో వీ.కే–7 ఇంక్లైన్ మైన్ సమస్యలపై మాట్లాడడం జరిగింది. వీ.కే–7 మైన్ మూతపడ నున్నందున అక్కడ చేసే ఉద్యోగులను ఇక్కడే ఉండే విధంగా చూడాలని, సూపర్వైజర్లను ఇక్కడే ఓ.సీలలో సర్ఫేస్లో ఉండేటట్టు చూడాలని కోరారు. అభిలాష్ మాట్లాడుతూ ఐఎన్టియుసిలో కొత్తగా ఎన్నికైన కమిటీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులు పని స్థలాలలో సేఫ్టీతో పని చేసే విధంగా కృషి చేయాలని, ఉద్యోగుల సంక్షేమంలో సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. రజాక్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపై ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె గౌస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐమంత్స్, ఫిట్ కార్యదర్శి, ఎండి సత్తార్ పాష, ఐఎన్టి యుసి, నాయకులు వల్లాల శంకర్, గోవర్ధన్, డేవిడ్, బాలేరు, హిమానిష్, భాగం శ్రీను, రాందాస్, బషీర్, గడ్డం వెంకన్న, పి. వెంకటేశ్వర్లు, రఫీ, లక్ష్మణ్, దేవా, రాములు, గొగ్గల శ్రీనివాస్ ఫిట్ కమిటీ మెంబర్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# వంశపారంపర్య కంటి వ్యాధులపై కేంద్రీకరణ

హైదరాబాద్, ఏప్రిల్10(కెరటం ప్రతినిధి)

వంశపారంపర్య కంటి వ్యాధులు (హెరిడిటరీ ఐ డీజీసెస్ – హెచ్‌ఈడి) పేరు సూచిస్తున్నట్లుగా తల్లితండ్రుల నుంచి వారి పిల్లలకు సంక్రమించే జన్యుపర సమస్యలు. ఈ వ్యాధులు రెటీనా, కార్నియా, లెన్స్, కంటి నరంతో సహా వివిధ కంటి భాగాలను ప్రభావితం చేస్తాయి. హెచ్‌ఈడి బలహీనమైన దృష్టి, కంటిలో పెరిగిన ఒత్తిడి, లేదా పగలు లేదా రాత్రి సమయాలలో చూడటంలో ఇబ్బందికి దారితీయగల కంటి సమస్యలను ఆవరిస్తుంది. హెచ్ఐడి ఉదాహరణలలో పుట్టుకతో వచ్చే కార్నియా సంబంధిత పారదర్శకతలు కూడా ఉంటాయి. ఇందులో పిల్లలు కార్నియల్ మచ్చలు, జన్మసిద్ధ శుక్లాలు, జన్మసిద్ధ గ్లకోమా, రెటినిటిస్ పిగ్మెంటోసాతో పుడతారు. చికిత్స చేయకుండా వదిలేస్తే, ఈ సమస్యలు వ్యక్తి జీవన నాణ్యతను ప్రభావితం చేయగలవు, అంధత్వానికి కూడా దారితీయగలవు.

తీవ్రతలో, పురోగతిలో వంశపారంపర్య కంటి వ్యాధులు (హెచ్‌ఈడి) మారుతూ ఉండవచ్చు. ఈ సమస్యలను నిర్వహించడంలో మరియు దృష్టి పరిరక్షించడంలో త్వరిత గుర్తింపు, చికిత్స, మరియు మార్గనిర్దేశం చాలా కీలకం. వారికి రాగల ప్రమాదాన్ని అంచనా వేయడానికి మరియు వారి కంటి ఆరోగ్యం గురించి సమాచారంతో కూడిన నిర్ణయా లు తీసుకోవడానికి కుటుంబ చరిత్రలో హెచ్‌ఈడి ఉన్న వ్యక్తులకు జన్యుపర సలహా సంప్రదింపులు సూచించబడవచ్చు. అదనంగా, భవిష్యత్తులో గర్భధారణల ద్వారా వ్యాధి వచ్చే ప్రమాదాన్నిగురించి తల్లితండ్రులకు ఉండే ఆందోళనలను పరిష్కరించడంలో జన్యుపర సలహా సంప్రదింపులు సహాయపడతాయి. రక్తసంబంధీకులలో వివాహాలు సాధారణంగా జరిగే ప్రాంతాలలో, హెచ్‌ఈడి సంబంధిత జన్యుపర లోపాలు సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉండవచ్చు. ఇది హెచ్‌ఈడిగురించి అవగాహన పెంచడం మరియు జీవితకాల పరిణామాలను తగ్గించడానికి త్వరితంగా గుర్తించే పద్ధతులను పాటించడం ప్రాధాన్యతను నొక్కిచెప్తున్నది.



**హెచ్‌ఈడి గురించిన వాస్తవాలు :** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో చేసిన ఒక పూర్వ జనాభా అధ్యయనం (ఆంధ్రప్రదేశ్ ఐ డీజీజ్ స్టడీ లేదా ఎపిఈడిఎస్) రక్తసంబంధం, కళ్ళపై దాని ప్రభావం గురించి కొన్ని దిగ్భ్రమ చెందే వాస్తవాలను వెల్లడించింది. మేనమామలు, మేన కోడళ్ల మధ్య లేదా మేనరికాల పెళ్ళిళ్ళ కారణంగా కొన్ని కంటి వ్యాధులు పెరిగే ప్రమాదం ఉన్నదని అధ్యయనం కనుగొన్నది.

రక్తసంబంధం సంబంధిత ప్రమాదాలగురించి మరింత అవగాహన అవసరాన్ని మరియు కాబోయే తల్లితండ్రులకు జన్యుపర సలహా సంప్రదింపుల ప్రాధాన్య తను ఈ ఫలితాలు ఎత్తిచూపుతున్నాయి. సమస్య జన్యుపర అంశాన్ని విస్మరిస్తూ, కుటుంబాలు చూపు పోవడాన్ని ఇతర కారకాలకు ఆపాదించవచ్చు. అదనంగా, ప్రత్యేక కంటి సంరక్షణ సౌకర్యాల అందుబాటు పరిమితమవడంవలన సమస్య ముదురుతుంది. ఇది రోగనిర్ధారణ, చికిత్స ఆలస్యమవడానికి దారితీస్తుంది.

**చికిత్స మరియు నిర్వహణ:** ప్రామాణిక శస్త్రచికిత్సా ప్రక్రియలతో కొన్ని కేసులకు చికిత్స చేయవచ్చు. మరికొన్ని శస్త్రచికిత్స ద్వారా సరికాక పోవచ్చు. ఈ కేసులలో దృష్టి మాంద్య పరికరాలు, జీవన శైలిలో మార్పులు సహాయక సంరక్షణ అవసరం కావచ్చు. అందు వలననే సరైన సమయంలో గుర్తించడం, జన్యుపర సల హాలు, జన్యుపర పరీక్షలు, విస్తరణ వృత్తాన్ని భగ్నం చేయడం ద్వారా ఈ సమస్యల ప్రమాదాన్ని తగ్గించడం కీలకం.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ హైదరాబాద్ కల్లం అంజిరెడ్డి ప్రాంగణంలో నేత్ర వైద్యులు డా మంజుశ్రీ భాతే ఈ కార్యక్రమ ప్రాధాన్యతను నొక్కి చెపుతూ ఇలా అన్నారు. "ఈ ప్రాంతంలో విశ్వసనీయ నేత్ర సంరక్షణా సంస్థగా, వ్యక్తులు, కుటుంబాలపై వంశపారంపర్య కంటి వ్యాధుల తీవ్ర ప్రభావాన్ని మేము అర్థం చేసుకు న్నాము. పునరుద్ధరించలేని అంధత్వ సమస్యలపట్ల అవగాహన పెంచడం అల్పదృష్టి పరికరాలు, దృష్టి పునరావాసం ఇతర సేవలతోసహా మా లక్ష్యం.